200) దేవగాంధారి

ప|| ఒక్కడే మోక్షకర్త వొక్కటే శరణాగతి। దిక్కని హరి గొల్చి బదికిరి తొంటివారు॥

చ|| నానా దేవత లున్నారు నానాలోకము లున్నవి। నానావ్రతా లున్నవి నడచేటివి।
జ్ఞానికి గామ్యకర్మాలు జరపి పొందేదేమి। ఆనుకొన్న వేదోక్తాలైనా నాయగాక॥

చ|| వొక్కడు దప్పికి ద్రాప్పు వొక్కడు కడవ నించు। వొక్క డీదులాడు మడుగొక్కటియందే।
చక్కజ్ఞానియైనవాడు సారార్థము వేదమందు। తక్కక చేకొనుగాక తలకెత్తుకొనునా॥

చ|| యిది భగవద్గీతార్థ మిది యర్జునునితోను। యెదుటనే వుపదేశమిచ్చె గృష్ణుడు।
వెదకి వినరో శ్రీవేంకటేశుదాసులాల। బ్రదుకుద్రోవ మనకు పాటించి చేకొనరో॥